**Singers:** SP. Balasubramanyam, Renuka **Music Director:** SA Raja Kumar

---

గుండెనిండా గుడిగంటలు గువ్వల గొంతులు ఎన్నో మోగుతుంటే

కళ్ళనిండా సంక్రాంతులు సంధ్యాకాంతులు శుభాకాంక్షలంటే వెంటనే వోల్చాను నీ చిరునామా ప్రేమ

గుండెనిండా గుడిగంటలు గువ్వల గొంతులు ఎన్నో మోగుతుంటే

కళ్ళనిండా సంక్రాంతులు సంధ్యాకాంతులు శుభాకాంక్షలంటే

చూస్తూనే మనసు వెళ్ళి నీ ఒళ్ళో వాలగా నిలువెల్లా మారిపోయా నేనే నీ నీడగా

నిలువదు నిముషం నువు ఎదురుంటే కదలదు సమయం కనబడకుంటే

నువ్వొస్తూనే ఇంద్రజాలం చేశావమ్మా కవ్విస్తూనే చంద్రజాలం వేశావమ్మా

పరిచయమే చేశావే నన్నే నాకు కొత్తగ ఓ ప్రేమా...

గుండెనిండా గుడిగంటలు గువ్వల గొంతులు ఎన్నో మోగుతుంటే

కళ్ళనిండా సంక్రాంతులు సంధ్యాకాంతులు శుభాకాంక్షలంటే

నీ పేరే పలవరించే నాలోని ఆశలు మౌనాన్నే ఆశ్రయించే ఎన్నెన్నో ఊసులు

తెరిచిన కనులే కలలకు నెలవై కదలని పెదవే కవితలు చదివే

ఎన్నెన్నెన్నో గాథలున్న నీ భాషని ఉన్నట్టుండి నేర్పినావే ఈ రోజుని

నీ జతలో క్షణమైనా బ్రతుకుని చరితగ మార్చేస్తుందమ్మా... || గుండెనిండా ||

www.telugulyrics.org



Contributed By: Govinda Rao Ommi